# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం | పేజీలు : 8 | 6 జూన్ 2024


### ఓం నగర్ కాలనీలో

## క్రషర్ మిషన్ ఏర్పాటు

**పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అబ్బం కన్‌స్ట్రక్షన్ ఆగడాలు మితిమీరిపోయాయని ఓంనగర్ కాలనీ అధ్యక్షులు నవీన్ ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీ సమీపంలో అబ్బం కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ బహుళ అంతస్థుల నిర్మాణం చేపడుతుందని తెలిపారు. ఈ కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణంలో భాగంగా క్రషర్ మిషన్లు ఏర్పాటు మిగతా 3లో

### బిజెపి కోసం బిఆర్‌ఎస్

## ఆత్మ బలిదానం

**రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల స్ట్రాంగ్ కౌంటర్**



మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జూన్ 05)ః బీజేపీ కోసం బీఆర్‌ఎస్ ఆత్మబలిదానం చేసుకుందని దాని వల్లే తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలవగలిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై బీజేపీ నేత ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పథకాలు, వ్యూహాలను చూసి ప్రజలు ఓటు వేయలేదని కేసీఆర్ పై ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారన్నారు. ఈ రాష్ట్రంలో నిజంగా కాంగ్రెస్‌కు బలం ఉంటే అధికార పార్టీ హోదాలో ఉండి, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసి కూడా రేవంత్ రెడ్డి తన సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరి, సొంత జిల్లా మహబూబాబాద్ లో కాంగ్రెస్ ఎందుకు ఓడిపోయిందని ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటల.. కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వాటిని అమలు చేసేలా సర్కార్ పై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని తామెక్కడా చెప్పలేదన్నారు. మిగతా 3లో



స్కూల్ డ్రెస్‌లను కుడుతున్న కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

# లక్ష్యాన్ని చేదించిన

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

- గ్రామీణ ప్రాంత పాఠశాలకు స్కూల్ యూనిఫాంలు అందజేత
- 12 లోగా పట్టణ ప్రాంత పాఠశాలలకు యూనిఫాంలు
- స్వయం సహాయక సంఘాల కృషి అమోఘం
- అభినందించిన డిఆర్‌డిఓ సాంబశివరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 05)ః మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను సకాలంలో కుట్టించి ఇవ్వటంలో స్వయం సహాయక సంఘాలు సక్సెస్ అయ్యాయి. ముఖ్యంగా మేడ్చల్ జిల్లాలోని గ్రామీణ మండలాల పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఇప్పటికే యూనిఫామ్స్ కుట్టి మండలాలకు తరలించటం విశేషం. ఇక, ఈ నెల 12న విద్యార్థులకు పంపిణీ చెయ్యటమే ఆలస్యం. ఇందుకు సంభందించి జిల్లా విద్యా శాఖ, ఉపాధ్యాయులు సిద్ధమౌతున్నారు.

తెలంగాణ ప్రభుత్వము ప్రతి యేటా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందిస్తున్న విషయం తెలిసిందే. మిగతా 5లో

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

**శ్రమదానం చేసి గుంతలను పూడ్చిన గ్రామస్తులు**



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 05 ) : 3 లో

మట్టితో గుంతలను పూడ్చుతున్న గ్రామస్థులు

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి వెల్లడి**

## స్ట్రాంగ్ రూములలో

# ఈవీఎంలు, వివిప్యాట్‌లు భద్రం

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్05)ఃపార్లమెంట్ ఎన్నికల అనంతరం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన వివిప్యాట్ లను స్థానిక తహసీల్దారు కార్యాలయం స్ట్రాంగ్ రూమ్ నందు భద్రపర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లా ఎస్పి కోటి రెడ్డితో కలిసి ఈవీఎంలను భద్రపర్చిన ఏఎంసి గోడౌన్, తహసిల్దార్ కార్యాలయ స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయిన సందర్భంగా వికారాబాద్,కోడంగల్, పరిగి, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు ఉపయోగించిన ఈ.వి.యం లు,కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లను మిగతా 3లో



ఈవీఎంలు,వివి ప్యాట్‌లు భద్రపర్చిన కేంద్రం వద్ద కలెక్టర్,ఎస్పీ,తదితరులు.

## ఏపీలో టీడీపీ విజయం పట్ల మంచాలలో సంబురాలు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 05) : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి విజయం సాధించడం పట్ల బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి, విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్‌ఆర్సీపీ అరాచక, నియంత పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. టీడీపీకి పట్టం గట్టి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించిన ఏపీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని, పేదలకు మేలు జురుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాంటేకర్ లక్ష్మన్‌జీ, కొంగర వెంకట్ రెడ్డి, పగడాల ఆనంద్ యాదవ్, పొలమోని మల్లేష్, వంగల కృష్ణయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు జక్క రాంరెడ్డి, ప్రభాకర్, భిక్షపతి, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 05) : భూగర్భ డ్రైనేజీ శాశ్వత పరిష్కారం చూపుతామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్‌లో రూ.35 లక్షల నిధులతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే వార్డు పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దశలవారిగా పనులను పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో సైతం పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో బీజేపీ శ్రేణుల సంబరాలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : దేశంలో ఎండిఏ కూటమితో 293 ఎంపీ స్థానాలు సాధించి ముచ్చటగా మూడో సారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న శుభసందర్భంలో కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ అద్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి ఘనగా సంబరాలు జరుపుకొన్నరు. ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కల్వకుర్తి బిజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో మొదటి సరిగా 8 ఎంపీ స్థానాలు గెలిపించి బీజేపీకి మద్దతుగా నిలిచిన ప్రజలకు అనిల్ ధన్యవాదములు తెపారు. ఈ కార్యక్రమంలో బిజేపి, బిజేజవైఎం, ఎమ్మార్పీస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డిని అభినందించిన వైస్ ఎంపీపీ అనంతరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 5 )జూన్ 4న జరిగిన పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ ఎంపీగా ఎన్నికైన కుందూరు రఘువీర్ రెడ్డినీ ఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా భారీ మెజార్టీ 5,56, 906 సాధించిన సందర్భంగా ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని నీ కూడా కలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గూడూరు మధుసూదన్ రెడ్డి, నల్లవెల్లి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి... పర్యావరణాన్ని కాపాడాలి

**- ప్రతి ఒక్కరి బాధ్యత - ఎంపీపీ కొప్పు సుకన్య భాష**





యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 05): మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోపర్ పని ప్రదేశాలను ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీడి సుక్రియ నాయక్ మరియు ఎంపీడీవో నరేందర్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం అనంతరం .. మండల పరిధిలో మల్కీజ్ గూడ లో యాచారం ముఖ్యఅతిథిగా పాల్గొని .. మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవడం వల్ల ప్రజలకు అవగాహన పెరగడం కాకుండా పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నది ఈ కార్యక్రమం దేశమని తెలిపారు. ప్రతి గ్రామములో పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు.అందులో నంది వనపర్తి .యాచారంలో ఉపాధి హామీ కూలీలతో పాటు సిబ్బందిని ప్రతిజ్ఞ చేయించారు. నేను పర్యావరణాన్ని కాపాడేందుకు నా రోజువారి జీవితంలో సాధ్యమయ్యే మార్పును తీసుకొస్తానని మరియు పర్యావరణ అనుకూలమైన అలవాట్లు ప్రవర్తన యొక్క ప్రాముఖ్యత, నిరంతరం ,స్ఫూర్తినిచ్చేందుకు కూడా నేను పూనుకుంటానని అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేరంగుల శారద శంకర్. మాజీ ఉప సర్పంచ్. ఏపీవో లింగయ్య. ఈసీ శివ శంకర్ రెడ్డి. సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## రేపు యాచారం సర్వసభ్య సమావేశం

**- సమయానికి సమావేశానికి హాజరు కావాలి : యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 05): యాచారం సర్వ సభ్య సమావేశం ఈనెల 7న సమావేశం ఏర్పాటు చేసినట్లు యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతమైన మాట్లాడుతూ ... యాచారం మండలం ఎంపీటీసీలు, మరియు అధికారులు తమ ఏజెండాతో శుక్రవారం 11 గంటలకు జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## జి.కిషన్‌రెడ్డి గెలుపుతో మహిళా సంఘం ప్రతినిధుల విజయోత్సవ సంబరాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 05): పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి గెలుపొందిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డికి మహిళా సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కందుకూరు మండల కేంద్రం మహిళా సహకారం పొదుపు సంఘం మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గంగాపురం కవిత కర్ణాకర్‌రెడ్డి, మణెమ్మ, సురసాని స్వరూప, భారతమ్మ, శ్రీలత, రాజమణి, యశోధ,చంద్రమ్మ, కళ్మ, అనిత, రజిత, సరిత,రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు నేడు వేలం పాట

**– ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 05): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబీషన్ శాఖ నిర్వహించిన దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 6న వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10-30 గంటలకు ప్రారంభమయ్యే వేలం పాట కార్యక్రమంలో ఆసక్తికలిగినవారు పాల్గొనాలని ఆయన కోరారు. ఈమేరకు బుధ వారం వాహనాల వేలం కార్యక్రమ వివరాలను ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 05):వర్షాలపట్ల జల్ పల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి సూచించారు.మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో ప్రజలు ఎవరు నివాసం ఉండరాదని తెలిపారు.అలాంటి శిథిలావస్థకు చేరుకున్న భవనాలకు సంబంధించి మున్సిపల్ సిబ్బంది నివేదిక సమర్పించాలన్నారు. శిథిలవస్థకు చేరుకున్న భవనాలలో నివాసం ఉంటున్న ప్రజలకు తగు నోటీసులు జారీ చేయాలన్నారు.వర్షపు నీరు ఆగడం,డ్రైనేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.వర్షాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తమ వార్డులలో ఎలాంటి సమస్యలు తలెత్తిన మున్సిపల్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ నెంబర్ 7330877393 కు కాల్ చేసి తమ సమస్యలను తెలపాలని కోరారు.

# చెత్త సేకరించే ఆటోకు ఐదవ వార్షికోత్సవం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9, 10 వ డివిజన్‌లలో చెత్త సేకరించే ఆటోకు డ్రైవర్ ఐదవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఆటో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఐదు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ యుగంధర్‌కు ఆటోను అందజేయడంతో నాటి నుంచి యుగంధర్ ప్రతి సంవత్సరం ఆటోకు వార్షికోత్సవ నిర్వహిస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తమకు జీవనాధారమైన ఆటోకు ప్రతి యేడాది వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్నానని వెల్లడించారు. తనకు ఈ ఆటోను అందజేసిన కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ జగన్, మున్సిపల్ సిబ్బంది శ్రీను, స్వామి, భాగ్యమ్మ, మల్లమ్మ, సబితమ్మ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కోసం బిఆర్ఎస్ ఆత్మ బలిదానం

*మొదటిపేజీ తరువాయి...* వాళ్లంతట వారే కొట్లాట పెట్టుకుని, పాలించే సత్తా లేకుండా పోతే మేము ఏం చెప్పలేమన్నారు. ఎన్నికలప్పుడు హామీలు ఇచ్చి ఆ తర్వాత నెరవేర్చకుంటే ప్రజలే బండకేసి కొడతారన్నారు. ప్రజలను వంచిస్తే ఏం జరుగుతుందో ఏపీలో ఏం జరిగిందో కళ్లారా చూశామన్నారు. ప్రజలను మోసం చేయాలనుకునే వారు మట్టికరుచుకుపోతారని హెచ్చరించారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకన్నా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం గొప్ప విషయం అన్నారు. అవినీతి, స్కామ్ లు లేని ప్రభుత్వం కోసమే ప్రజలు బీజేపీని ఆదరించారన్నారు. రాముడి పేరు మీద రాజకీయం చేశామనేది అబద్దమని ఖండించారు. చేసిన అభివృద్ధి పనులపై తాము ఓట్లుఅడిగామన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనేది వెకిలి మాటలను అని కొట్టిపారేశారు. అబ్ కీ పార్ చార్ సౌ పార్ అనే నిదానం బీజేపీ నేతలు ఇచ్చింది కాదని మోడీ పరిపాలన నచ్చి, మెచ్చి ప్రజలు ఇచ్చారన్నారు.

## ఓం నగర్ కాలనీలో క్రషర్ మిషన్ ఏర్పాటు

*మొదటిపేజీ తరువాయి...* చేసిందని వెల్లడించారు. దీంతో చుట్టుపక్కల కాలనీ వాసులకు అందులో నుంచి దుమ్ము దూళి వస్తుందని అన్నారు. దీని కారణంగా కాలనీలోని పిల్లలు, పెద్దలకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కన్‌స్ట్రక్షన్ యజమాని దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో కార్పోరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన అబ్బున్ కన్‌స్ట్రక్షన్‌లోని క్రషర్ మిషన్‌ను బుధవారం పరిశీలించారు. గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా కన్‌స్ట్రక్షన్ సంస్థకు నోటీసులు జారీ చేసినప్పటికీ నెలలోపు క్రషర్ మిషన్‌ను తొలగిస్తామని చెప్పి ఇప్పటికీ తొలగించలేదని మండిపడ్డారు. చేసేది లేక కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ మేరకు కమిషనర్ స్పందిస్తూ వీలైనంత త్వరలో క్రషర్ మిషన్‌ను ప్రజలకు ఇబ్బందికరంగా లేని స్థలంలో ఏర్పాటు చేయాలని కన్‌స్ట్రక్షన్ యజమానికి సూచించారు. ఈ మేరకు కమిషనర్ పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓంనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కాలనీవాసులు వెంకటేష్, సునిల్, హరీష్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములలో ఈవీఎంలు, వివిప్యాట్‌లు భద్రం

*మొదటిపేజీ తరువాయి...* ఏ ఏం సి గోడౌన్ నందు భద్రపరచడం జరిగిందన్నారు.అనంతరం ఆయన సంబంధిత రిజిష్టర్‌లలో సంతకాలు చేశారు.నిరంతరం సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధీర్, వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మినారాయణ, వికారాబాద్ టౌన్ సీఐ నాగరాజు,ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

### శ్రమదానం చేసి గుంతలను పూడ్చిన గ్రామస్తులు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 05 ) : గుంతలమయంగా మారిన బండలేమూర్ రోడ్డుకు మరమ్మతులను వెంటనే చేపట్టాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు శ్రమదానం చేసి మట్టితో గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా వేసిన బండలేమూర్ బీటీ రోడ్డుపై నిత్యం వావానాలు నడవడంతో గుంతలు పడి రోడ్డు చెడిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారని తెలిపారు. రోడ్డును బాగుచేయాలని కోరుతూ గతంలో అనేకమార్లు సంబంధిత అధికారులను కలిసి విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబుల్ రోడ్డు వేయాలని కోరారు. శ్రమదానం చేసిన వారిలో గ్రామస్థులు జాపాల సుదర్శన్, జర్పుల కిషన్ నాయక్, జాపరిగూడ సత్తయ్య, కేలోత్ నాను నాయక్ తదితరులు ఉన్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్



### వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 5): కొడంగల్ పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో విజయదుర్గ వరి విత్తనాలు కొనుగోలు చేసి దిగుబడి రాకపోవడంతో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన ఏడీఏ శంకర్‌రాథోడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అధికారులతో పరిశీలన చేపట్టి రైతులకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు. సదరు ఫర్టిలైజర్ దుకాణ యజమాని నష్టపోయిన రైతులకు పరిహారం అందించని పక్షంలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధిక దిగుబడి పేరుతో ఆశ చూపి రైతులను మోసం చేస్తే సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా ఏవో లావణ్య తదితరులు ఉన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు

## తెలిపిన శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ గా విజయం సాధించిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు, బిజెపి సీనియర్ నాయకులు హర్షం వ్యక్త చేశారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ లో బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. విశ్వేశ్వర్ రెడ్డి గెలువులో పాలు పంచుకున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో అవినీతి రహిత రక్షణాత్మక ,అభివృాఎద్ధి జాతీయవాధ నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని అన్ని అన్నారు,దేశం లో మరోసారి మోడీ హ్యాట్రిక్ సాధించి ప్రధాని అవుతున్నందున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో విజయానికి కృాఎషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సినీ పక్కిలో దొంగతనం... కటకటాల పాలైన తండ్రి కొడుకులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కూడు పెడుతున్న సంస్థకు ద్రోహం చేయాలను కున్న ప్రబుద్ధుడు, తండ్రితో కలిసి సినీ పక్కిలో డబ్బులు దొంగలించి చివరకు కటక టాల పాలు అయిన ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్ ,నారాయణగూడ ఎస్ హెచ్ ఓ యు చంద్రశేఖర్ తో కలిసి వెల్లడించారు.. శాలిబండ లోని సుల్తాన్ షాయికి చెందిన రేడియంట్ క్యాష్ మేనేజ్మెంట్ సర్వీస్ సంస్థలో గత రెండు సంవత్సరాలుగా డ్రైవర్ గా కాప్రా, ధమ్మాయిగూడాకు చెందిన మహమ్మద్ రహీం పాషా (25) పనిచేస్తున్నాడు. ఈ సంస్థ వివిధ వాణిజ్య సముదాయాల నుంచి డబ్బులను సేకరించి కమిషన్ మీద బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తూ ఉంటుంది. ఈ క్రమంలో గత నెల 21 తేదీన ఉదయం 8:40 గంటల ప్రాంతంలో మలక్పేట ఆఫీస్ నుంచి బయలుదేరిన వాహనం పని ముగించుకుని సాయంత్రం ఆఫీసుకు చేరింది. ఈ సమయంలో రూ.5 లక్షల 90 వేల చెందిన బ్యాగు మిస్ కావడం బ్రాంచ్ హెడ్ రామకృాఎష్ణమూర్తి పిల్లి గమనించారు . దీనిపై తోటి ఉద్యోగులు పవన్ కుమార్, నిఖిల్ , డ్రైవర్ రహీమ్ పాషా ను ఆరా తీసేందుకు ప్రయత్నించగా రహీం పాషా ఆచూకీ కనిపించలేదు. తన ఫోన్ కి కాల్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చిందన్నారు. ఇతనీ పై అనుమానం వచ్చిన బ్రాంచ్ హెడ్ నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వెంటనే ఇన్స్పెక్టర్ యూ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన డి ఐ ఇన్స్పెక్టర్ నాగార్జున తన సిబ్బందితో కలిసి రహీం పాషా ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అదువులోకి తీసుకున్నారు. తనను ప్రశ్నించగా దొంగిలించిన సొమ్ములో నుంచి రూ.5 లక్షల 30 వేలను అధికారులకు అప్పగించి మిగిలిన పైకమును జల్సా లకు వాడినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ దొంగతనాన్ని తన తండ్రి మహమ్మద్ యాకూబ్ (55) తో కలిసి చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. వాహనం హిమాయత్ నగర్ లోని మలబార్ గోల్డ్ షాపు వద్దకు వచ్చినప్పుడు తోటి సిబ్బంది కళ్ళుగప్పి తన తండ్రికి ఆ బ్యాగు ఇచ్చినట్లు అంగీకరించాడు. దీంతో అధికారులు తండ్రీ, కొడుకుల పై సి ఆర్ నెంబర్ 18 2/2024 యుఎస్ 408 420 ఐపిసి సెక్షన్ల కింద కేసును నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేసును చేదించిన సిఐలు య చంద్రశేఖర్ ,నాగార్జున, డి ఎస్ఐ జీ వెంకటేష్, క్రైమ్ స్టాఫ్ అధికారులను ఎసిపి ,డిసిపి అభినందించారు. త్వరలో వీరికి రివార్డు సైతం అందించనున్నట్లు ఎసిపి పేర్కొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం : ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్ 05) : మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందని అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు పచ్చదనం-పరిశుభ్రత వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్, మజీద్‌పూర్ గ్రామాల్లో బుధవారం ఎంపీడీ శ్రీవాణి, ఎంపీఓ వినోద, అధికారులతో కలిసి ఎంపీపీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానాటి పెరిగిపోతున్న వాయు, భూకాలుష్యాన్ని నివారించాలంటే మొక్కల పెంపకమే ఏకైక మార్గం అన్నారు. మనిషి స్వార్థానికి అటవి సంపద అంతిరించిపోతుండడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని అతివృష్టి, అనావృష్టులు సంభవిస్తున్నాయన్నారు. మనిషి మనుగడకు ప్రాణవాయువువైన గాలిని అందించే చెట్లను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇష్టానుసారంగా చెట్లను నాశనం చేస్తే భూతాపం పెరిగి కరువు పరిస్థితులు దాపురిస్తాయన్నారు. సకల జీవరాసులకు ప్రాణాధారమైన చెట్లను కాపాడుకోవాల్సిన భాద్యత అందరిదన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని పార్కులు, ఖాళీ స్థలాలు, రోడ్ల వెంట, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల వద్ద విరివిగా మొక్కలు నాటాలని ఆమె అధికారులను ఆదేశించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ వినోద, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్‌రావు, జమీల్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవిద్య అర్హత పరీక్షలో ప్రతిభచాటిన ఇర్విన్ ఫార్మాసిస్ట్ కుమార్తె

### ★నీట్‌లో 720 మార్కులకు 640మార్కులు సాధించిన ప్రనూషకు స్థానికుల అభినందనలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 05): మాడ్గుల మండలం ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఫార్మాసిస్ట్‌గా పనిచేస్తున్న సీత కృష్ణయ్య, సంతోష దంపతుల కుమార్తె ప్రనూష వైద్య విద్య ప్రవేశానికి నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తమ ప్రతిభను చాటి టాపర్‌గా నిలిచింది. దళిత కుటుంబానికి చెందిన ప్రనూష 720 మార్కులకు గాను 640 మార్కులు సాధించడంతో ఆమెకు ఉస్మానియా మెడికల్ కళాశాల లేదా గాంధీ మెడికల్ కళాశాలలోనే కాకుండ ఏఐఐఎమ్ఎస్ (ఆలిండియా మెడికల్ సైన్సెస్)లో సీటు లభించే అవకాశమున్నట్లు ఆమె తండ్రి కృష్ణయ్య తెలిపారు. నీట్‌లో ప్రతిభచూపిన ప్రనూష1 నుండి 5వరకు ఆమనగల్లు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో, 6 నుండి 10 వరకు నాదర్‌గుల్ లోని శ్రీ వంశీధర్ హైస్కూల్‌లో, ఇంటర్మీడియట్ హైద్రాబాద్ నాగోల్ బండ్లగూడలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేసినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. తమ కుమార్తే నీట్‌లో ప్రతిభను చాటి ఉత్తమ మార్కులు సాధించడం పట్ల కుటుంబీకులు, గ్రామస్థులు అభినందిస్తున్నట్లు ఆయన వివరించారు. అదే విధంగా మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కామల్ల సౌమ్య వైద్య విద్య ప్రవేశ అర్హత పరీక్షలో 720 మార్కులకు గాను 557 మార్కులు సాధించి ప్రతిభను చాటుకుంది. కాగా సౌమ్య తండ్రి హైద్రాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా తల్లి స్థానికంగా కూలీ పనికి వెళ్తుంది. సౌమ్య నీట్‌లో ప్రతిభ చాటడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చూస్తు ఆమెను అభినందించారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో పట్టున్న నేత ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

### - సిద్ధాపూర్ మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 05): ప్రజాసమస్యల పరిష్కారంల్ల పట్టున్న నేత ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండల సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి అని కొత్తూర్ మండలం సిద్ధాపూర్ మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య అన్నారు. ఎమ్మెల్సీగా ఆయన ప్రత్యేక చొరవచూపితే కొత్తూర్ మండలం సమగ్రాభివృద్ధికి నోచుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందిన నేపథ్యంలో బుధవారం బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు వడ్డే మహేష్‌కుమార్, స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎంపిటిసి బాలయ్య నవీన్‌కుమార్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ ఆపద అనివచ్చిన పేదలందరికి అండగా వుంటూ నిస్వార్థంగా సేవలందించే నవీన్‌కుమార్‌రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎదిగి ఉన్నతపదవులు అధిరోహంచాలని ఆకాంక్షించారు.

## వర్షాకాలం నేపథ్యంలో ఎర్రకుంట పూడిక తీయించిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 05) : వర్షాకాలం నేపథ్యంలో ఎర్రకుంట చెరువులో పూడిక తీత పనుల పనులను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేషన్ మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్‌లు పనులను శరవేగంగా చేయిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం జేసీబీ సహకారంతో అధికారులతో పూడిక తీయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోవు వర్షాకాలంలో ఎర్రకుంటను పూర్తి స్థాయిలో నీరు చేరే విధంగా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. కుంటలో ఐదు అడుగుల లోతు మట్టిని తొలగించి నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. మునుముందు భూగర్భ జలాలు పెరిగి స్థానికులకు నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. దీంతో ఎర్రకుంట చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్పోరేషన్ పరిధిలోని ఇలాంటి చెరువులను, కుంటలను ఇదే తరహాలో పూడికలు తీసి అభివృద్ధి చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి, డీఈ యాదయ్య, కార్పొరేటర్ తనయుడు షాపురం టింకురెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు రవికాంత్‌రెడ్డి, నాయకులు సంగారెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై కషాయం జెండా ఎగరడం హర్షణీయం

### -నాలుగు లైన్ల రోడ్డును త్వరగా పూర్తి చేయించాలి : ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 5): చేవెళ్ల గడ్డపై కషాయం జెండా ఎగరడం హర్షనీయమని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి లక్ష72 వేల 897మెజార్టీతో గెలు పొందడంతో బీజేపీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొందన్నారు. రెండు నెలల పాటు బీజేపీ పార్టీ గెలుపు కోసం రాత్రనక పగలనక కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని, మూడోసారి మోడీ ప్రధానమంత్రి అవుతారన్నారు. తెలంగాణలో బీజేపీ 8లోక్‌సభ స్థానాలు గెలవడం పట్ల ప్రధాని మోడీ, బీజేపీ అగ్రనేత అమిత్‌షా ప్రత్యేకంగా అభినందించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ గట్టిపోటీ ఇస్తుందన్నారు. కేంద్రంలో కొలువుదీరనున్న కొత్త క్యాబినెట్‌తో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. చేవెళ్ల ఎంపీగా గెలుపొందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అప్పా-మన్నెగూడ నాలుగు లైన్ల రోడ్డును పూర్తి చేసే బాధ్యత త్వరగా తీసుకోవాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు నమ్మకంతో బీజేపీని గెలిపించారని, వాటిని నమ్మకాలను వమ్ము చేయకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశాభివృద్ధి ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి

### మండల వ్యవసాయ అధికారి రాజు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని సీడ్స అండ్ పెస్టిసైడ్స్ షాప్‌ల డీలర్లు రైతులకు అవసరమైన, నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి రాజు డీలర్లకు సూచించారు. బుదవారం మండల కేంద్రంలోని జైకిసాన్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, వెల్జాల గ్రామంలోని న్యూ స్వామి ట్రేడర్స్, ఓం సాయి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ విత్తన షాపులను ఆయన తనికి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ రాజు మట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించడం జరిగినది. తప్పని సరిగా స్టాప్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్, ఇన్ వాయిస్ బిల్ బుక్స్ పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, డీలర్లు ఖాజాపాషా, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

### ★ డిఆర్‌డీవో శ్రీలత ★ అడిషనల్ డీఆర్‌డీవో సుభాషిణి



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 05) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని తాళ్లపల్లి గూడ చెరువు కట్టపైన డిఆర్‌డీవో శ్రీలత, అడిషనల్ డీఆర్‌డీవో సుభాషిణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం ద్వారా అన్ని గ్రామాలలో మొక్కలు నాటడానికి అవసరమైన గుంతలు తవ్వాలని సూచించారు. పర్యావరణం బాగుంటేనే ప్రజలందరూ క్షేమంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల శంకర్, ఏపీవో వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని చేదించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ



జిల్లా గ్రామీణాభివృద్ది శాఖ అధికారి సాంబశివరావు



విద్యార్థుల స్కూల్‌డ్రెస్‌లు



స్కూల్‌డ్రెస్‌ను కుడుతున్న దృశ్యం

మొదటిపేజీ తరువాయి...

అందులో భాగంగా, ఈ విద్యా సంవత్సరం కూడా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యూనిఫాం లు కుట్టించి ఇవ్వటానికి నిర్ణయించింది. అయితే, వాటి బాధ్యతలను డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో ని స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. అందుకు తగిన మార్గదర్శ కాలను కూడా జారీ చేసింది. దీనితో, జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఏ , జిహెచ్ఎంసి లో మెప్మాలు రంగంలోకి దిగాయి. జిల్లాలోని 507 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 89,565 మంది విద్యార్థిని విద్యార్థులకు డ్రెస్సులు కుట్టించి ఇచ్చే పనిని ప్రారంభించాయి. దీని ప్రకారం ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారాలు అందించాల్సి ఉంది. జూన్ 12న లోగా ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంది. అయితే, మొదలు ఒక జత యూనిఫారాలు అందజేయడం కోసం చర్యలు చేపట్టారు. అందులో భాగంగా, జిల్లాలోని ఐదు గ్రామిణ మండలాలు, 8 మునిసిపాలిటీలు, జిహెచ్ఎంసి పరిధిలోగల మొత్తం 507 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించి ఇచ్చే పని మొదలు పెట్టారు. ఇందులో గ్రామిణ ప్రాంతాల్లోని 125 పాఠశాలల 11,278 మంది విద్యార్థులకు, మునిసిపాలిటీలలో 117 పాఠశాలల 9,921 మంది విద్యార్థులకు, బిహెచ్ఎంసి పరిధిలోనీ 265 పాఠశాలల 28,330 మంది విద్యార్థులకు దుస్తులను అందించాల్సి ఉంది. అయితే, ఇప్పటికే జిల్లాలో గ్రామిణ ప్రాంతాల లో గల మండలాఫీసులకు దుస్తులు సరఫరా చేసీ, డి.ఆర్.డి.ఏ రికార్డ్ సృష్టించింది. స్వయం సహాయ సంఘాల మహిళకు ఉపాధి కల్పనతో పాటు, విద్యార్థులకు సకాలంలో దుస్తుల సరఫరా చేయటం ద్వారా డి.ఆర్.డి.ఏ తన లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఇక, మునిసిపల్, కార్పోరేషన్ పరిధి లోని పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 12 లోగా అందించేందుకు కృషి చేస్తోంది. కాగా, స్వయం సహాయక సంఘాల సభ్యుల కృషిని జిల్లా గ్రామిణభివృద్ధి సంస్థ పి.డి సాంబ శివరావు అభినందించారు.

# ఏయూలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 05):ఘట్‌కేసర్ మండలం, వెంకటాపూర్ గ్రామం అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ టీమ్, నీలిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా "మన భూమి, మన భవిష్యత్" మరియు "మేమే పునరుద్ధరణ తరం" అనే నేపథ్యలపై వక్తృత్వం మరియు పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించాయి. ఈ కార్యక్రమం నీలిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డా. బి. లక్ష్మీ ప్రసన్న పరిచయంతో ప్రారంభమైంది.వక్తృత్వం మరియు పోస్టర్ తయారీ పోటీలు పెద్ద ఉత్సాహంతో నిర్వహించబడినాయి. పోటీలు విజేతలకు బహుమతులు అందించి ప్రోత్సహించారు.

ఈ పోటీలు కమ్యూనిటీ మెడిసిన్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డా. సంధ్య , అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. లింగస్వామి , NSS యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జే. రాజేంద్ర కుమార్, NSS యూనిట్-4 ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. కిరణ్ కుమార్ సమక్షంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ మరియు పునరుద్ధరణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కలిగించడం మరియు సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడింది.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 05) పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఏయూ ఫార్మసీ డీన్ డా. బి. వసుధ బక్షి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ టీమ్, నీలిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంయుక్తంగా వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రకాల చెట్లు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు మరియు పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుకోవడానికి ఈ కార్యక్రమం ముఖ్యంగా ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం ఫార్మసీ డీన్ డా. బి. వసుధ బక్షి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జే. రాజేంద్ర కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. కిరణ్ కుమార్, వలంటీర్లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం పర్యావరణ పరిరక్షణ దిశగా ముందడుగు వేసింది.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎంపీడీవో రామకృష్ణ నాయక్



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 05):పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండవేల్కిచర్ల గ్రామంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ మనుగడ సాఫీగా కొనసాగాలంటే పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాంగిర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, పంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్‌గా త్వరలో మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం..?

● క్యాబినెట్ హోదాలో చార్జీ తీసుకోనున్న పట్నం..!



తాండూరు, మేజర్‌న్యూస్ (జూన్ 05): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి గా పనిచేసిన, ప్రస్తుత ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పట్నం మహేందర్ రెడ్డి త్వరలో చీఫ్ విప్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేందర్ రెడ్డిని చీఫ్ విప్ గా గత 15 మార్చి 2024 నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే.. అదే జీవో ఎం.ఎస్ నెంబర్ 103. ఈ జీవో ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జారీ చేశారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో జాప్యం జరగడంతో ఎన్నికల కోడ్ ముగియగా ప్రభుత్వం చాకచక్యంగా ముందడుగు వేస్తే వివిద పోస్టులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అతి త్వరలో క్యాబినెట్ హోదా కలిగిన పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్ పదవిని చేపట్టబోతున్నారు. ఇదే విషయం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ముఖ్యంగా తాండూరు ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టులో మొక్కలు నాటిన జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి



కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న న్యాయమూర్తులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్05):పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయమూర్తులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, సీనియర్ సివిల్ జడ్జి డిబి.శీతల్ ,జూనియర్ ప్రిన్సిపల్ న్యాయమూర్తి శ్రీకాంత్ ,అదనపు న్యాయ మూర్తి శృతి దూతా,బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ కయ్యూమ్,న్యాయవాదులు టి.వెంకటేష్ ,మహిపాల్ రెడ్డి,గోపాల్, పి.ఆనంద్,పిపిలు అన్వేష్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సైమన్‌కు మెరుగైన వైద్యం అందించాలి

### తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



జర్నలిస్టు సైమన్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (జూన్05 ) :జర్నలిస్ట్ సైమన్‌కు మెరుగైన వైద్యం అందించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. తెలుగు ప్రభ రిపోర్టర్ సైమన్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన నివాసంలో కలిసి వైద్యం కోసం సహకార అందించాలని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆసుపత్రికి వచ్చి సైమన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వైద్యం కోసం తన వంతు తక్షణ సహాయంగా నగదు అందించారు. వైద్యం పూర్తయిన తర్వాత సీఎం సహాయనిధి నుంచి పూర్తిస్థాయి డబ్బులు వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా కలిసి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వడ్డే హన్మంతు ఉన్నారు.

## కందుకూరులో మెజార్టీ ఇచ్చిన బీజేపీ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 05): చేవేళ్ల పార్లమెంట్ పరిధిలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని కందుకూరు మండలం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బీజేపీ పార్టీ మెజార్టీ అందించారు. మండలంలో (451 నుండి 511) 61పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ 6961, బీజేపీ 16045, కాంగ్రెస్ 13736 ఓట్లు వచ్చాయి. 2309 ఓట్లతో బీజేపీ పార్టీ కందుకూరు మండలంలో అధిక్యత సాధించింది.

గ్రామంపేరు –బీఆర్ఎస్ –బీజేపీ–కాంగ్రెస్= ఆధిక్యం

1.చిప్పలపల్లి : 228- 570- 134 =బీజేపీ ఆధిక్యం

2.మురళీనగర్ : 117 -262-277 =కాంగ్రెస్

3.ధన్నారం : 165- 262-277 =కాంగ్రెస్

4. పులిమామిడి : 165-626-401 = బీజేపీ

5.దావూద్‌గూడ : 72- 284-375 = కాంగ్రెస్

6.బాచుపల్లి : 273-220-512 = కాంగ్రెస్

7.నేదునూర్ :580 -1089-1507 = కాంగ్రెస్

8.దాసర్లపల్లి : 241- 546-523 = బీజేపీ

9.ముచ్చర్ల :206 -622-386 = బీజేపీ

10. ఉట్లపల్లి : 141-335-185 =బీజేపీ

11.సార్లరావులపల్లి : 283-110-336 = కాంగ్రెస్

12.సాయిరెడ్డిగూడ :112-236-251 = కాంగ్రెస్

13.కొత్తగూడ : 205-678-300 = బీజేపీ

14. జైత్వారం : 66- 722-251 =బీజేపీ

15.కొత్తూర్ : 185-551-357 =బీజేపీ

16.గూడూర్ : 294-865-365 = బీజేపీ

17.కందుకూరు : 473-889-1014 = కాంగ్రెస్

18.దెబ్బడగూడ : 115-970-670 =బీజేపీ

19.తిమ్మాయిపల్లి : 385-110-323 =బీఆర్ఎస్

20.మీర్‌ఖాన్‌పేట్ : 439-303-623 =బీజేపీ

21.బేగరికంచ : 131 -108 -287 = బీజేపీ

22.ఆకులమైలారం: 275-1134-660 =బీజేపీ

23.గుమ్మడవెల్లి : 170 -895 -548 = బీజేపీ

24.కొలనుగూడ: 86 -176 -198 =కాంగ్రెస్

25. మాదాపూర్ :90-443-355 =బీజేపీ

26.తిమ్మాపూర్ :414 -1127- 545 = బీజేపీ

27. జబ్బార్‌గూడ: 80-176-87 =బీజేపీ

28.బేగంపేట్ :211- 607-442 =బీజేపీ

29.రాచులూర్ :120-557-635 = కాంగ్రెస్

30. కటికపల్లి :74-184-92 = బీజేపీ

31.లేమూర్ :272-959-1009 = కాంగ్రెస్

32.అగర్‌మియాగూడ :128-208-118=బీజేపీ

33. సరస్వతిగూడ -165-178-140= బీజేపీ

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 5):పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం చేవెళ్లలోని అంగన్‌వాడీ 3,4సెంటర్‌లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పరిసర ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. మొక్కలుంటేనే వర్షాలు సమృద్ధిగా కురు స్తాయన్నారు. వృక్ష్యాలను పెంచడం వల్ల మంచి వాతావరణంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. చెట్లను నరకడం మహాపాపమని, చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని ఇచ్చిన వారమవుతామన్నారు. అనంతరం మొక్కలు నాటాలని గర్భిణీ స్త్రీలు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, ఆఫీయనూర్జనా, ఆయలు అపరంజి, పద్మ, గర్భిణీ స్త్రీలు తదితరులు ఉన్నారు.

## మండలంలో సాగునీటి కాల్వల పూర్తికి ఎమ్మెల్యే, ఎంపిలు చొరవచూపాలి

### – ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ రాజునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 05): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలోనే వెనుకబడ్డ ప్రాంతమైన మాడ్గుల మండలంలో సాగునీటి వనరులు లేక ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ రాజునాయక్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్ రాజశేఖర్ హాయంలో ప్రారంభించిన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీరు యేండ్లు గడుస్తున్నా నేటికి మాడ్గుల మండలానికి రావడం లేదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కూభ్యతాండ గ్రామపంచాయతి పరిధిలోని బావోజీతాండలో బుధవారం రాజునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండలానికి కెఎల్ఐ డి-82 ఉపకాలువ ద్వారా సాగునీటి సాధనకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఏఐసిసి కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి రైతుచైతన్యయాత్రలు చేపట్టగా బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాలువలు తవ్వి వదిలేసిందని, అంతేగాకుండ మాడ్గుల మండల భూముల్లో నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వందలాది ఎకరాల్లో కాలువలు తవ్విన గత పాలకులు నేటికి కొన్ని గ్రామాల రైతులకు భూపరిహారం అందించలేకపోయిందని పేర్కొన్నారు. వెనుకబడ్డ మాడ్గుల మండలాన్ని సస్యశ్యామలం గావించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలు ప్రత్యేక చొరవచూపాలని రాజునాయక్ కోరారు.

## శ్రీ వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామంలో స్వయం భూగా వేలలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుదవారం అలయధర్మకర్తలు గూడా నర్సింహ శర్మ, శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగానికి బిఆర్ఎస్ సినియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ దర్మకర్తలు గూడా నర్సింహ్మ శర్మ, శ్రీనివాసమూర్తి శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు మురళి శర్మ, శరత్ చంద్ర శర్మ, బాల కుమార్ గౌడ్, శ్రీరామ్, చంద్రయ్య గౌడ్, సంజీవ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కి అవార్డు అందజేత



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 5): మనికొండ మున్సిపల్‌లోని వరల్డ్ ఎన్విరాన్మెంటల్ డే సందర్భంగా చెత్తను బికిట్స్ చేస్తున్నందుకు మరియు ప్లాస్టిక్ వేస్ట్ నుండి గ్రాండిల్‌గా కన్వర్ట్ చేస్తున్నందుకు మరియు కంపోస్టుగా త యారుచేస్తున్నందుకు మణికొండ మున్సిపాలిటికి తెలంగాణ పోల్యూషన్ బోర్డు వారు ఎక్సలెన్సి ఎన్విరాన్మెంటల్ ఫర్‌పార్మెన్స్ అవార్డు ను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు ఐఎస్ వాణి ప్రసాద్ అందజేశారు. అనంతరం హుడాకాలనీలో ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డిప్యూటి ఈఈ దివ్య జ్యోతి, ఎఈఈ. సాయిమౌనిక మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి సూపర్ సక్సెస్



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 5): తెలంగాణలో బిజెపి ఎంపి సీట్లు గెలవడంలో సూపర్ సక్సెస్ అయిందని అంజన్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్ నుండి బిజెపి ఆద్వర్యంలో పలువురు నాయకులు కలిసి మెదక్ ఎంపి. రఘునందన్‌రావు, మహబూబ్‌నగర్ ఎంపి డి.కె. అరుణ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జి టి. అంజన్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి. బీరప్ప, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు జె.సిద్దప్ప, జిల్లా నాయకులు ఎమ్.రాఘవరెడ్డి, నర్సింగరావు, సిహెచ్. ఇందిరా, అనితాదేవి, కౌన్సిలర్ వందన, శ్వేత, కో అప్షన్ నెంబర్ లక్ష్మీ, నాయకులు సంగీత, సుజాత, బి. శివకుమార్, శివరాంరెడ్డి, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటండి పర్యావరణాన్ని కాపాడండి

### మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 05):పర్యావరణాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ,జల్ పల్లి మున్సిపాలిటీని పచ్చదనంగా మార్చాలన్నారు.రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి చెట్లను పెంచడమేనని అన్నారు. అందుకోసం ప్రతి పౌరుడు తమ పుట్టినరోజు గుర్తుగా మొక్కలు నాటి భావితరాలకు అందించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, ఏఈ ఇశ్రత్ ఆయేషా,ఎంవి సుధీర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్, శానిటరీ జవాన్ బి కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం పట్ల హర్షం

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 5) :చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఆ పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలందరి సమిష్టి కృషితో చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో భారీ మెజార్టీతో సాధించగలిగామన్నారు. బుధవారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....బీజేపీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మోడీ చరిష్మా వల్లే తెలంగాణలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలుచుకోగలిగిందన్నారు. కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుండడం సంతోషించగదగ్గ విషయం అన్నారు. బీజేపీపై ఎంతోమంది అసత్యపు ప్రచారాలు చేసినప్పటికి ప్రజలంతా వాటిని నమ్మలేదని, ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థం అవుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీకు మద్దతుగా నిలిచారన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనవంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం

**- చింతపట్లలో వాలీబాల్ టోర్నమెంట్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ శిబిరం ముగింపు - ఇంటర్ విద్యార్థులకు శాలువాతో సన్మానం - ఉపాధ్యాయు డు ఫీ రాటి అంజయ్యను, అభినందించిన ఎస్సై వెంకట్ నారాయణ**



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 05): విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని యాచారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ అన్నారు. బుధవారం అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తూ.. శాలువాతో సన్మానించారు. మా ఊరి మా బడి ఆధ్వర్యంలో వేసవికాలంలో విద్యార్థులకు క్రీడలు, మరియు ఈ స్పోకెన్ ఇంగ్లీష్ గత రెండు నెలలుగా స్పోకెన్ ఇంగ్లీష్ శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు పాల్పడకుండా సెలవు రోజులలో ఈ రెండు కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు.

తన సొంత గ్రామమైన చింతపట్లలో యుటిఎఫ్ మండల మండల కార్యదర్శి పిరాటి అంజయ్య 60 మంది పేద విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ నేర్పించడంలో ఆయన త్యాగానికి రుణపడి ఉంటామని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. చదువును కొనే రోజుల్లో ఉచితంగా ఇంగ్లీష్ నేర్పించడం చాలా త్యాగమని ఎస్సై వెంకట్ నారాయణ అంజయ్య, మహమ్మద్ జాంగిర్, శ్రీహరి, శ్రీకాంత్ ఉపాధ్యాయుల్ల ను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులు నిర్వహించాలని సూచన చేశారు. సమాజం ఎదగాలంటే విద్యను దానం చేయాలని వారు కోరారు.

మా ఊరి మా బడి బృందాన్ని అభినందించారు. అలాగే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లిక్కి అనుద్రా రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని కోరారు. మా ఊరి మా బడికి నా వంతు ఆర్థిక సహాయం చేయడానికి ముందుంటానని వారు వాగ్దానం చేశారు. దాతల సహకారంతో మరియు ఉపాధ్యాయుల సహకారంతో క్రీడలు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాలు నిర్వహించడం సహకరించిన ప్రతి ఒక్కరికి సాబేరు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరి రాజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు మహమ్మద్ ఇబ్రాహీం, లిక్కిసుధాకర్ రెడ్డి, పెంద్యాల బిక్షపతి,వేణు, చరణ్,ముత్యాలు,రవి, యువకులు అరుణ్, నరేందర్, బన్నీ,సాయి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

▶▶ నిరసన తెలుపుతున్న కార్మికులకు బెదిరింపు సరైన పద్ధతి కాదు ▶▶ బెదిరింపు చర్యలు మానుకోవాలి ▶▶ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహయత్నగర్లోని క్రీడా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో తమను పర్మినెంట్ చేయాలంటు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనం అందజేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. కార్మికులకు నిరసన వ్యక్తంచేసే హక్కు ఉందని, నల్ల బాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తు శాంతియుతంగా తమ విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఫామ్ మేనేజర్లు బెదిరించడాన్ని ఆయన ఖండించారు. క్రీడాలో గత ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా, కనీస వేతనం ఇవ్వకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్న క్రీడా యాజమాన్యం చర్యలు హేయమైన చర్య అని ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతి కార్మికునికి ఉందని, నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ఫామ్లోకి వస్తే ఉద్యోగం తొలగిస్తామని ఫామ్ మేనేజ్మెంట్ బెదిరింపులకు పాల్పడడం హేయమైన చర్య అని, తక్షణమే ఈ చర్యలను మానుకోవాలని లేని పక్షంలో ఆంధోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దర్శన్రాజు, నాగయ్య, బాలరాజు, కోటేష్, శ్రీకాంత్, డి. అనిత, బి. గీత, డి. నాగమణి, కె. సమంత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల ఏమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని సత్కరించిన సంఘ సేవకులు గాదె శ్రీనివాస్రెడ్డి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃమాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంనుంచి టి.డి.పి. అభ్యర్థిగా ఏన్నికల బరిలో దిగిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుమారు 33వేలకుపైగా ఓట్లతో భారీ మెజారిటీని సాధించి,టి.డి.పి. జెండాను ఏగురవేయడం ఎంతో అభినందనీయమని గుడిమల్కాపూర్ ఉషోదయా కాలనీలోగల వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్రెడ్డి ప్రత్యేకంగా మాచర్యలోని ఏమ్మెల్యే నివాసానికివెళ్ళి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం గాదె శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్లోకి మాజీ ఏమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రవేశించి,ఈ.వి.ఎం. మిషన్ను నేలకొట్టిన సంఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిందని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో పిన్నెల్లి కుటుంబం అరాచకాల,దోపిడి,నియంత పాలనపట్ల స్థానిక ప్రజలు విసిగిపోయి,ఈసారి జరిగిన సాధారణ ఏన్నికల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఘోరంగా ఓడిపోయేవిధంగా పల్నాటి సీమ వీరులు గొప్ప తీర్పును ఇచ్చారని ఆయన తెలిపారు. పిన్నెల్లి కుటుంబం పాలనలో ప్రజల స్వేచ్ఛను హరించి,ప్రజలను మానసికంగా వేధించడమేగాక, ఎంతో ఇబ్బందులకు గురిచేయడంతోనే, స్థానిక ప్రజలు ఆయనను ఓడించి, జూలకంటి బ్రహ్మానందరెడ్డికి పట్టంకట్టి,టి.డి.పి. జాతీయ అధినేత నారా చంద్రబాబునాయుడికి తగిన బహుమతి ఇచ్చారని ఆయన తెలిపారు.

## ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏవో



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 5 ) మండలంతొ పాటు. పట్టణంలోని. ఫెర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారి అరుణ కుమారి బుధవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రైతు మిత్ర ఆగ్రో ఏజెన్సీస్, రామాంజనేయ ట్రేడర్స్, శ్రీ తిరుమల ఫెర్టిలైజర్స్, నాగార్జున ఆగ్రో కెమికల్స్, ఆగ్రో రైతు సేవ కేంద్రం తనిఖీ చేశారు. ఎరువుల నిలువలను పరిశీలించి రైతులకు ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని డీలర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు వెంకటయ్య, చంద్రమౌళి, భరత రెడ్డి, నరేష్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ సర్దార్ నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 05) ఈనెల 3 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమనగల్ మండల విద్యాశాఖ అధికారి సర్ధ్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని బడిలో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది .ఆయా కమిటీలు. మహిళా సంఘాల సభ్యులు .పాల్గొని బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఏ.పి.లో టి.డి.పి.కూటమి ఏన్నికల్లో సునామి సృష్టించడంపట్ల కె.డి. దినేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లోక్సభ,అసెంబ్లీ ఏన్నికల్లో టి.డి.పి. కూటమి ఘన విజయం సాధించడంపట్ల మంగళవారం టి.డి.పి. రాష్ట్ర వాణిజ్య సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరి కె.డి. దినేష్ ఆధ్వర్యంలో ఏన్టీఆర్ ట్రస్ట్వద్ద జరిగిన విజయోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.డి.పి. కూటమికి రాష్ట్ర ప్రజలు భారీ మెజారిటీ తీర్పును ఇచ్చి,సి.ఎం.గా నారా చంద్రబాబు నాయుడుకు తగిన అవకాశం ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. నారా చంద్రబాబు నాయుడుమీద నమ్మకంతో,విశ్వాసంతో,అభివృద్ధితో ఆంధ్ర నవ నిర్మాణం గురించి ఇచ్చిన తీర్పుకు శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు,త్వరలో తెలంగాణ రాష్ట్రంలోకూడ మార్పు వస్తుందని ఆయన జోస్యం పలికారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.. నేత విజయ్కుమార్ ముదిరాజ్,రాజేష్ గోగికార్, నరేష్ జైన్ తిరిగి టి.డి.పి. రాష్ట్ర జనరల్ సెక్రెటరి బక్కని నర్సింహులు సమక్షంలో తిరిగి టి.డి.పి. పార్టీలో చేరారు.

# దొంగతనానికి పాల్పడిన ముగ్గురు యువకులు రిమాండ్




ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 05): బాలాజీ కిరాణా షాప్ లో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు యువకులకు రిమాండ్ విధించినట్లు ఏసీపీ తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి కె పీటర్ వాట్సాల రాజు మాట్లాడుతూ జూన్ 2వ తేదీన బాలాజీ కిరాణం స్టోర్స్ వారు కౌంటర్ లో నుంచి ఐదు లక్షల రూపాయలు, 10 గ్రాముల బంగారం దొంగిలించబడ్డాయని కంప్లైంట్ ఇవ్వగా, వెంటనే పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని షాపును పరిశీలించి ఫింగర్ ప్రింట్స్, కాల్ డేటాను సేకరించారని అన్నారు. అనంతరం ఈ ఇన్వెస్టిగేషన్లో తేలినది జూన్ 01న అర్ధరాత్రి సమయంలో బాలాజీ కిరాణా షాప్ లో 3 లక్షల 16 వేల రూపాయలు , 10 గ్రాముల బంగారం కౌంటర్ లో నుంచి దొంగిలించింది అదే కిరాణం షాపులో పనిచేస్తున్న పవన్, వినయ్ లు అని, అయితే వీరిద్దరిని ముందుండి నడిపింది వెంకటేష్ అని తెలిపారు. గతంలో వెంకటేష్ పై బంజారా హిల్స్, జడ్చర్ల పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో వెంకటేష్ %ూ%1 గా, పవన్ %ూ%2 గా, వినయ్ %ూ%3 గా ఉన్నారని వీరికి రిమాండ్ విధించారని అన్నారు. సత్వరమే కేసును పూర్తిచేసిన ఎస్సై మారయ్య, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్స్ బాబురావు, కోటేశ్వరరావు, రవి లకు సీఐ సత్యనారాయణ అభినందనలు తెలిపి రివార్డ్ అందజేశారు.

# వికారాబాద్‌లో మెడికల్ మాఫియా...!

● కంటికి కనిపించని దోపిడి ● ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతున్న కొన్ని మెడికల్ షాపులు..! ● నిబంధనలకు విరుద్ధంగా మందులను అధిక ధరలకు విక్రయిస్తున్న వైనం ● కనిపించని వికారాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ తనిఖీలు


మందుల షాపు (ఫైల్ ఫోటో)

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 05)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలో మెడికల్ మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుంది. సాధారణంగా ప్రజలకు మందులపై అవగాహన లేకపోవడంతో అదే అదునుగా భావించి సామాన్య ప్రజలను మెడికల్ నిర్వహకులు నిలువునా దోచుకుంటున్నారు. వికారాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో మెడికల్ షాప్‌లు ఉన్నాయి. అయితే మెడికల్ షాప్ నిర్వహకులు డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ యాక్టు 1940 ప్రకారం నియమనిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కాని వారు అవేవి పట్టనట్లుగా వారి ఇష్టానుసారంగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. మందుల గురించి అరకొర తెలిసిన వ్యక్తులు మెడికల్ షాప్‌లను నిర్వహించడంతో ప్రజల ప్రాణాలపైకి వస్తుంది. సాధారణంగా వైద్యులు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారమే మెడికల్ నిర్వహకులు మందులు ఇవ్వాల్సి ఉండగా.. మెడికల్ షాప్ నిర్వహకులు మాత్రం వారి స్వతాగా ప్రజలకు మందులు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

**అనుమతులు ఒకరుపై.. నిర్వహణ మరొకరు..!**

ప్రస్తుతం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. బీఫార్మసీ, డీఫార్మసీ ఉత్తీర్ణులైన వారే మెడికల్ షాపులను పెట్టాల్సి ఉన్నా? వికారాబాద్‌లో మెజారిటీ మెడికల్ షాపులు ఇందుకు విరుద్ధంగా నడుస్తున్నాయి. అనుమతులు ఒకరి పేరుపై తీసుకుని మరొకరు మెడికల్ షాపును నిర్వహిస్తున్నారు. ఏడాదికి ఇంత అని నిర్వాహకులు ఫార్మసీ సర్టిఫికెట్ ఇచ్చిన వ్యక్తికి ముట్టచెబుతున్నారు. అనర్హులు మెడికల్ షాపులను నిర్వహిస్తుండడంతో ఒక మందుకు బదులు మరో మందు ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వైద్యుడి ప్రిస్కిప్షన్ లేకుండా మందులు ఇవ్వొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా మెడికల్ షాపులు బేఖాతరు చేస్తున్నాయి. ఇది ఇలా ఉండగా రోగం నయం కావడానికి వైద్యుడు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్


జిల్లా ఔషద తనిఖీ అధికారి కార్యాలయానికి తాళం

పట్టుకెళితే అందులో ఏముందో చదవడానికి కూడా రాని భాషలో వైద్యులు రాస్తున్నారు. కొందరికి మొదటి అక్షరం తప్ప దాంట్లో ఇంకేమీ అర్థం కాదు. దీంతో బ్రాండెడ్ పేరిట నాసిరకం మందులను రోగులకు అంటగడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు.

**ఫార్మాకంపెనీలతో కుమ్మక్కు..?**

సాధారణ మాత్ర, టానిక్‌తో తగ్గే రోగానికి కూడా ప్రస్తుతం చాలా మంది వైద్యులు ఖరీదైన ఔషధాలను రెఫర్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా మెడికల్ ఫార్మకంపెనీల మాయలో పడి రోగులను నిలువు నా దోచుకుంటున్నారు. ఏ ఫార్మాకంపెనీ ఎక్కువ పర్సంటేజీ ఇస్తే ఆ కంపెనీ మందులనే వికారాబాద్‌లోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు ప్రిస్కిప్షన్ రూపంలో ఇస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి. ఔషధ తయారీ కంపెనీలు ఇచ్చే గిఫ్ట్‌లు, ప్యాకేజీలకు ఆశపడి రోగం నయమవుతుందని ఎంతో నమ్మకంతో వచ్చిన రోగులకు శఠగోపంపెడుతున్నారు. ఇది ఇలా ఉండగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు వైద్యులు మందుల పేర్లను క్యాపిటల్ లెటర్స్‌తో అందరికి అర్థం అయ్యే విధంగా రాయాల్సి ఉంటుంది. కాని కొందరు వైద్యులు మాత్రం ఆ నిబంధనలకు విరుద్ధంగా ప్రిస్క్రిప్షన్ రాసివ్వడం గమనార్హం.

**కనిపించని వికారాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు**

ఈ అక్రమ దందాను నియంత్రించాల్సిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో మెడికల్ షాప్ నిర్వహకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వికారాబాద్‌కు సంబదించి డ్రగ్ ఇన్‌స్పెకర్ క్రాంతి కుమార్ విధులలో కొనసాగుతున్నాడు. అయితే వికారాబాద్‌లో మెడికల్ మాఫియా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నప్పటికి ఆ అధికారి స్పందించకపోవడం గమనార్హం. ఏ ఒక్క రోజు కూడా మెడికల్ షాప్‌లను తనిఖీ చేసి నిబంధల విరుద్ధంగా కొనసాగే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకున్న సంఘన లేవు. మెడికల్ షాప్‌లపై ఆ అధికారి పట్టి పట్టనట్లు వ్యవహరించడంతో అతనిపై పలు అనుమానాలకు తావిస్తుంది. అంతేకాకుండా అనంతగిరిలో ఉన్న జిల్లా ఔషద తనిఖీ వారి కార్యాలయం ఎప్పుడు చూసినా తాళం ఉండడం గమనార్హం. సంబంధిత అధికారి కార్యాలయానికి ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థి ఉందని పలువురు వాపోతున్నారు. స్థానికులు పనుల నిమిత్తం కార్యాలయానికి వెళితే ఎప్పుడు చూసినా డోరుకు తాళమే దర్శనమిస్తుందని పలువరు వాపోతున్నారు.

# కరెంటు అధికారుల తీరుతో అన్నదాతలకు అన్ని కష్టాలే...

● లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్న రైతులు ● కంచలేని ట్రాన్స్ఫార్మర్లతో ముత్యువాత పడుతున్న మూగజీవాలు ● ప్రశ్నించిన ప్రజలపై తిరగబడుతున్న కరెంటు సిబ్బంది ● ప్రైవేటు వ్యక్తులతో మీటర్ రీడింగ్‌లు తీస్తున్న కరెంటు సిబ్బంది ● ముడుపులు చెల్లిస్తే నిమిషాల్లో సమస్య పరిష్కారం ● ముడుపులు చెల్లించకుంటే కరెంటు సమస్య సాగాధిత కరెంట్ సిబ్బంది నిర్వాహకం

కుల్కచర్ల,మేజర్ న్యూస్(జూన్05): కరెంట్ సిబ్బందికి ముడుపుల చెల్లిస్తే నిమిషాల్లో కరెంటు సమస్యను పరిష్కరిస్తారు. అదే పేదవారు,మధ్యతరగతి వారు ముడుపులు చెల్లించకుంటే కరెంట్ సమస్యలు పరిష్కరించారు.కరెంటు సిబ్బంది దగ్గరికి వెళ్తే సంవత్సరాల తరబడి సమస్యను సాగదీస్తా ఉంటారని పేద ప్రజల ఆరోపిస్తున్నారు. కంచలేని ట్రాన్స్ఫార్మర్లతో మూగజీవాలు మృత్యువాత పడుతున్న రైతుల పంట పొలాల్లో చెట్లపై స్తంభాలు పడి కరెంటు సమస్యల అధికమై కరెంటు సమస్యలతో మండల


కంచలేని ట్రాన్స్ఫర్ వద్ద మరణించిన మూగజీవాలు.


రైతు పొలంలో చెట్టుపై పడిన కరెంటు స్తంభం.

ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యను అధికార దృష్టికి తీసుకొద్దామంటే కరెంట్ అధికారులు పట్టించుకోవడంలేదని మండలప్రజల ఆరోపిస్తున్నారు. కరెంటు అధికారుల తీరుతో ప్రజల విసిగి వేసారిపోతున్నారు. లోవోల్టేజ్ సమస్య గురించి కరెంట్ అధికారుల దృష్టికి తీసుకొద్దామంటే వారు స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మూగజీవాలు కంచలేని ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లి మృతిచెంది అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. కరెంటు సమస్యలు పరిష్కరించాలంటూ ప్రశ్నించిన ప్రజలపై కరెంటు సిబ్బంది తిరగబడుతున్నారని రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖలో పర్మనెంట్ సిబ్బంది తమకు నచ్చిన వ్యక్తులను పనికి పెట్టుకుని వారిచే ప్రజల నుండి రైతుల నుండి ప్రైవేట్ వ్యక్తులు ముడుపులు స్వీకరించి పర్మనెంట్ వ్యక్తులకు అందజేస్తున్నారు. దీంతో ప్రవేట్ వ్యక్తులను వారు వెనకేసుకొస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. కరెంట్ సిబ్బందిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో క్రింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యాంగా ఆడిందే ఆట పాడింది పాటగా వారు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి కరెంటు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు నిండుగా పండాలి

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**


వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు అత్యదికంగా పండి రైతుల కళ్ళలో ఆనందం నిండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శ్రీ వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని వేడుకున్నారు. మండల పరిదిలోని వెల్జాల్ గ్రామంలోని శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అలయధర్మకర్తలు గూడా నర్సింహ శర్మ, శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భగా ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు మురళి శర్మ, శరత్ చంద్ర శర్మ, ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, కాంగ్రెస్ నాయకులు అంజయ్య గౌడ్, చర్ల వెంకటరెడ్డి, పి అశోక్ బాబు, ఏ వెంకట్ రెడ్డి, డి తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, రేణు రెడ్డి, ఏం యాదయ్య, ఎంఏ అజీజ్, నర్సిములు, టి కృష్ణ గౌడ్, వి రాజు, లింగం యాదవ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్, గణేష్ పాల్గొన్నారు.

# 108 వాహనం ఆకస్మిక తనిఖీ


వాహనాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కోఆర్డినేటర్ రాజాబాబు

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 05) : మంచాలలోని 108 వాహనాన్ని జిల్లా కోఆర్డినేటర్ రాజాబాబు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనంలోని ప్రాథమిక చికిత్స పరికరాలు, మెడికల్ కిట్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. అత్యవసర సేవలు అందిస్తున్న 108 వాహనంలో మరింత మెరుగ్గా స్పందించి అమాయకుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందని రాజాబాబు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎమర్జెన్సీ టెక్నిషియన్ వినోద్ కుమార్, ఫైలెట్ రాజుకు సూచించారు.

# మానవాళి మనుగడకు మొక్కలు నాటాలి: ఎంపీడీవో శైలజ



గంగారం గ్రామంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో శైలజా

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 5): మానవాళి మనుగడకు మొక్కలు నాటాలని ఎంపీడీవో శైలజా అన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా గంగారం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శైలజా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. భవిష్యత్ తరాల కోసం మొక్కలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.